హైదరాబాద్ ప్రకటన

6, 2015

తెలంగాణా రాష్ట్ర జొన్నల సమాఖ్య (తెలంగాణా స్టేట్ మిలెట్స్ కొయిలీషన్) సభ్యులం అందరం హైదరాబాద్ లో సమావేశమై, జొన్నల వంటి చిరు ధాన్యాల నూతన ఉత్పత్తి ప్రాధాన్యత విషయమై రోజంతా సమగ్రంగా చర్చించిన తరువాత దిగువ వివరించిన నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిం .

1. చిరు ధాన్యాలకు మన తెలంగాణా సాంస్కృతిక జీవనంలోను, సేద్య రంగంలోను విశేష ప్రాధాన్యత ఉన్నదని, 'బంగారు తెలంగాణ' పునర్నిర్మాణంలో అవి అపూర్వమైన ప్రభావాన్ని చూపిస్తాయని ధృఢమైన విశ్వాసం ఏర్పడింది.
2. ఈ చిరు ధాన్యాలపై ఇంతటి ప్రగాఢమైన విశ్వాసం ఏర్పడేందుకు ఎన్నో కారణాలు ఉన్నాయి. చిన్నారి బాలబాలికలలోను, సాధారణ మహిళల్లో ను, నిరుపేద వర్గాలలోను పోషకాహార లోపం సమస్యను ఒక శాపంగా అనుభవిస్తు న్న రాష్ట్రంలోవాళ్లకు అత్యంత విలువైన పోషక పదార్ధాలను అందించే జొన్నల ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఒక రకంగా వాటిని మన పేద ప్రజానీకానికి ప్రాణ రక్షణకు తోడ్పడే అమృతంతో సమానమైన సంజీవనిగా పేర్కొనవచ్చు.
3. మన తెలంగాణా అంతటా నిస్సారమైన భూములు ఎక్కువగా ఉన్నాయి. అలాటి బీడు భూమూలు అధిక మొత్తంలో నిరుపేద రైతుల అధీనంలోనే ఉన్నాయి. అందువల్ల ఇలాంటి కఠినమైన పరిస్థితులకు తట్టుకుని నిలబడగలగిన పంటలను సాగు చేయడానికి గల అవకాశాలను గురించి విస్తృతంగా పరిశోధన చేయవలసి ఉంది. అప్పుడే ప్రజలందరికీ సంపూర్ణమైన, పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని సమకూర్చడం సాధ్యం కాగలదు. అప్పుడే రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆహార భద్రతపై భవిష్యత్తు కు భరోసా ఇవ్వగలుగుతాము.
4. మన ముందు కనిపిస్తు న్న భవిష్యత్తు గురించి అది సమీపంలోనిదే అయినా, సుదూరంలోనిది అయినా రానున్న దశాబ్దాలలో ఎదురుకానున్న వాతావరణపరమైన సవాళ్లను గురించి మనం తీవ్రంగా ఆలోచించవలసి ఉంది. తక్కువ వర్షపాతం, అది కూడా నిలకడ లేకపోవడం, అంతర్జాతీయంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతూ ఉండడం, అంటువ్యాధిలా ప్రబలిపోతున్న పోషకాహార లోపం సమస్యలు ఆందోళనకరంగా కనిపిస్తు న్నాయి.ఇలాంటి సమస్యల దుష్ప్రభావం తట్టుకుని నిలబడగలిగిన పంటలు ఒక్క చిరు ధాన్యాలు మాత్రమే.

5. ఇన్ని విధాలుగా ప్రయోజనకరమైన చిరు ధాన్యాల విషయంలో దురదృష్టవశాత్తూ ,మన తెలంగాణా ప్రాంతంలో గడచిన పదేళ్ల కాలంలో వాటి సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతోంది.
6. సాగు విస్తీర్ణం తగ్గుదలకు తోడు పత్తి, మొక్కజొన్న, చెఱకు, సోయా వంటి వాణిజ్య పంటల సాగు విపరీతంగా పెరిగిపోతోంది. జొన్నలకు భిన్నంగా ఈ రకమైన వాణిజ్య పంటల సాగుకు ఎక్కువ మొత్తంలో నీటి సదుపాయం అవసరం. ఆ విధంగా, తెలంగాణా ప్రాంత రైతాంగానికి తరతరాలుగా సహజమైన, స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన స్వయం శక్తి ఆధారితమైన మెట్ట భూముల వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలను ఇవి నిరుపయోగంగా మార్చివేస్తు న్నాయి.

ఈ వాస్తవాల నేపథ్యంలో తెలంగాణా రాష్ట్ర జొన్నల సమాఖ్య దిగువ తెలిపిన అంశాలను తన డిమాండ్లు గా ప్రకటిస్తోంది.

ఏ. తెలంగాణా రాష్ట్రాన్ని చిరు ధాన్యాల ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా ప్రకటించాలి. జొన్నల పంటను రాష్ట్ర పంటగా ప్రకటించాలి.

బి. జొన్నల సాగుకు పూర్వ ఔన్నత్యాన్ని సమకూర్చేందుకు జొన్న వ్యవసాయదారులను ప్రోత్సహించేందుకు వివిధ చర్యలను ప్రకటించాలి.

సి. జొన్నల ఉత్పాదన వ్యయానికి రెట్టింపు ఆదాయం కలిగించేలా కనీస మద్దతు ధరలను రాష్ట్ర స్థాయిలో ప్రకటించాలి.

డి. నీటి పొదుపును ప్రోత్సహించేందుకు, పోషకాహార ఆహారం అందిస్తు న్నందుకు, పర్యావరణ రక్షణకు తోడ్పడుతున్నందుకు జొన్న రైతులకు విడివిడిగా బోనస్ ప్రకటించాలి.

ఇ. పర్యావరణ పరిరక్షణకు జొన్న రైతులు చేస్తు న్న పరోక్ష కృషిని కలిపినట్లయితే,విడివిడిగా ప్రకటించవలసిన బోనస్ ల మొత్తం ఎకరాకు రూ. 50 00  అందించాలి.

ఎఫ్. కర్ణాటక తరహాలో ప్రజా పంపిణీ వ్యవస్థలో జొన్నల పంపకాన్ని ప్రవేశపెట్టా లి.

. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమగ్ర శిశు సంరక్షణ సేవలు (ఐసీడిఎస్), మధ్యాహ్న భోజన పథకం, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ఇంకా ఇతర ప్రజోపయోగకర ఆహార కార్యక్రమాలలో జొన్నలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వాలి.

హెచ్. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోను జొన్న ఆధారిత క్యాంటీన్లను ప్రారంభించాలి. పోషకాహార విలువల పర్యావరణ రక్షక లక్షణాలతో విలసిల్లే జొన్న ఆహారాన్ని నిత్యం తీసుకునే అలవాటును ప్రతి ఒక్కరిలో ప్రోత్సహిం .

ఐ. ఈ మొత్తం ప్యాకేజీలో భాగంగా అన్ని స్థాయిలలోని ప్రజలకు, ప్రత్యేకించి పేద వర్గాలకు ప్రయోజనం కలిగించేందుకు వీలుగా, పోషకాహారం-ఆరోగ్య విద్యా కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. ఆ విధంగా తమకు, తమ పిల్లలకు, తమ కుటుంబాలకు పోషకాహారం విషయంలోను, ఆరోగ్య రక్షణ విషయంలోను ఏది ఉత్తమమైనదో తెలుసుకునే అవకాశం ఇవ్వాలి.

ఇంకా, జొన్న వాడకాన్ని ప్రోత్సహించేందుకు ముఖ్యంగా పేద ప్రజలలో మరింతగా, ప్రభావవంతమైన ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వమే చొరవ తీసుకుని నిలకడగా చేపట్టాలి. (లాటిన్ అమెరికాలో క్వినోవాలో ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని తెలుసుకోవాలి.) స్థోమత ఉన్న వాళ్లు , పట్టణ ప్రాంత మధ్య తరగతి వర్గాల వారు క్రమంగా జొన్న వాడకంపై ఆసక్తి పెంచుకుంటూ ఉండగా, గ్రామీణ ప్రాంత పేదలు వాటికి దూరమైపోతున్నారు. అందుకు వారికి అవసరమైన సమాచారం చేరకపోవడమే కారణం. సామాజిక స్థాయి గురించిన భ్రమలు, మరి కొన్ని చారిత్రక అన్యాయాలు కూడా అందుకు కారణంగా మారుతున్నాయి.

బంగారు తెలంగాణా నిర్మిచుకోవాలన్న ఆకాంక్షను సాకారం చేసుకునేందుకు అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయి. అలాగే వాటికి పెను సవాళ్లు కూడా ఎదురుగా అడ్డు పడుతున్నాయి. కాని ఈ లక్ష్య సాధనలో జొన్నల వాడకాన్ని విస్తృతం చేయడం రాచమార్గంగా మనమందరం పయనించాలి.

సంతకాలు

సంతకందారు పేరు ఆతని సంస్థ పేరు